

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 25 జనవరి 2025 | 13 పేజీలు

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుంది



- రాష్ట్రానికి రావాల్సిన వాటా కంటే ఎక్కువే
- ఇండ్లను మంజూరు చేస్తాం
- కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరిస్తాం..
- ఇందుకు అవసరమైన నిధులను కేంద్రమే ఇస్తుంది..
- కరీంనగర్ అంటేనే ధైర్యం...
- ఈ మట్టిలో ఏ మహత్తు ఉందో నాకు తెలియదు
- కష్టపడి పనిచేస్తున్న బండి సంజయ్‌ను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా
- కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్
- కరీంనగర్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనుల ప్రారంభించిన కేంద్ర మంత్రి
- హాజరైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి,పొన్నం
- కరీంనగర్ సమగ్రాభివృద్ధికి కంకణం కట్టుకున్నా..
- నాకు, పొన్నం ప్రభాకర్, గంగుల కమలాకర్ మధ్య ఎలాంటి విబేధాల్లేవు..
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, రాష్ట్రానికి రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడించారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌ను ఎత్తేస్తామని, ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు అవసరమైన నిధులను కేంద్రమే ఇస్తుందని పేర్కొన్నారు. కరీంనగర్ పౌరులారా నమస్తే.. అంటూ తెలుగులో ప్రసంగించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ప్రజలు ఆకట్టుకునే రీతిలో ప్రసంగించడం విశేషం.

2లో













### సర్వాయి పాపన్న

8లో

## చరిత్రను దేశానికి చాటి చెప్తాం

సూర్య సైదాపూర్

- సర్వాయిపేటను టూరిజం సర్కిల్‌గా మారుస్తాం
- సర్వాయి కోట అభివృద్ధి శంకుస్థాపనలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



### పదేళ్లలో మున్సిపాలిటీల

2లో

## గణనీయమైన అభివృద్ధి

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీల పాలకవర్గాలకు ఆత్మీయ సన్మానం

సూర్య రాజన్న సిరిసిల్ల.



# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుంది

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

శుక్రవారం కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్? మరో కేంద్ర మంత్రి బండి సంజయ్?, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్?, పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్?, మేయర్? సునీల్?రావు, కలెక్టర్? పమేలా సత్పతితో కలిసి కరీంనగర్?లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆర్ట్స్ కాలేజీ మైదానంలోని మల్టీపర్పస్ పార్కు, కుమ్మర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ తో అనుబంధ పనులు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించిన 24 గంటల మంచినీటి సరఫరా కేంద్రాన్ని కేంద్ర మంత్రి కట్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి కట్టర్? ప్రసంగించారు. కరీంనగర్ అంటేనే ధైర్యమని, ఈ మట్టిలో ఏ మహత్తు ఉందో తనకు తెలియదని పేర్కొన్నారు. ఎన్నో పోరాటాలకు%'%నిత్య చైతన్యాలకు..ఎందరో త్యాగాలకు పురిటి గడ్డ ఈ కరీంనగర్ నేల అని కొనియాడారు. నిరంతరం కష్టపడి పనిచేస్తున్న బండి సంజయ్ ను మనస్ఫూర్తిగా కేంద్ర మంత్రి అభినందించారు. పవిత్రమైన గోదావరి ప్రవహించే నేల కరీంనగర్లో ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. పవిత్రమైన ఆలయాలున్నా ఆధ్యాత్మిక భూమి, గొప్ప సంస్కృతి, చరిత్ర కలిగిన జిల్లా కరీంనగర్ అని తెలిపారు. విద్యుత్ విషయంలో తెలంగాణకు అన్ని విధాలా సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, దేశంలోనే సుసంపన్నమైన రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని వెల్లడించారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ ఉమ్మడి జిల్లాలోనే ఉండడం గొప్ప విషయమని, తన చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించే అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి కట్టర్? బండి సంజయ్ కు ధన్యవాదాలు చెప్పారు. కరీంనగర్ ప్రజలు నిత్యం ఉత్సాహంతో కనిపిస్తారని, బండి సంజయ్?ను చూస్తే ఇదే తెలుస్తుందని పేర్కొన్నారు.



### మూసీ నది ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలి

**- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్రం నుంచి ప్రాతిని ధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వివరాల శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కరీంనగర్లో జరిగిన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్స వంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లో జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాళనకు కేంద్రమంత్రి మనోహర్లాల్ కట్టర్ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో లక్షలాదిమంది ప్రజలు దుర్భరమైన జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి అక్కడ నివసించే లక్షలాదిమంది ప్రజలకు మెరుగైన జీవన విధానం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని చెప్పారు. గతంలో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో హైదరాబాద్ నగరంలో 69 కిలోమీటర్ల పాటు మెట్రో లైన్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మెట్రో లైన్ మరింత విస్తరించే దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నదని, ఇందులో భాగంగా మరో 75 కిలోమీటర్ల పాటు మెట్రో లైన్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించాలని విన్నవించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తో పాటు కరీంనగర్, వరంగల్, ఖమ్మం నగరాల్లో ప్రజలకు మరింత మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించిందని, ఇందులో అత్యధికంగా దాదాపు 81.60 లక్షల దరఖాస్తులు ఇళ్ల కోసమే ప్రజలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇందులో పట్టణ ప్రాంతాల నుంచి ఇండ్ల నిర్మాణం కోసం దాదాపు 65 లక్షల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం గురించి పట్టించుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 8 శాతం ఇండ్లకు సంబంధించిన వాటా రావాల్సి ఉండగా కేవలం 0.7 వాటా ఇళ్లను మాత్రమే సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి రావలసిన 8 శాతం వాటా ప్రకారం ఇండ్లను తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేయాలని కేంద్ర మంత్రులను కోరారు.

### కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుదాం..

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో నెంబర్ వన్ ఉండేందుకు అందరూ సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఉత్సాహంగా తాను పని చేస్తున్నానని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఎన్నోసార్లు మంత్రులను కలిశానని వెల్లడించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా ఎంపికైనప్పటికీ గతంలో నిధులు మంజూరు కాలేదన్నారు. 2019 తర్వాత బండి సంజయ్ సహకారంతో 400 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయని తెలిపారు.

# కరీంనగర్ సమగ్రాభివృద్ధికి కంకణం కట్టుకున్నా..

**- రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తాం**

**- నాకు, పొన్నం ప్రభాకర్, గంగుల కమలాకర్ మధ్య ఎలాంటి విబేధాల్లేవు**

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ సమగ్రాభివృద్ధికి కంకణం కట్టుకున్నా నని, రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతిని ధులందరం కలిసికట్టుగా పనిచేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్? కుమార్? పేర్కొన్నారు. హౌసింగ్? బోర్డులో జరిగిన సభలో బండి సంజయ్? మాట్లాడారు. తనకు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మధ్య ఎలాంటి విబేధాల్లేవని స్పష్టం చేశారు. రాజకీయాలను, జెండా, సొంత ఎజెండాలను పక్కనపెట్టాలని కోరుతున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ లో పుట్టిన బిడ్డగా, మానేరు నీరు తాగిన వ్యక్తిగా చెబుతున్నా, కరీంనగర్ను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పేదరికం నుంచి వచ్చిన వ్యక్తి అని, కట్టర్ తండ్రి కిరాణా షాపు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించారని చెప్పారు. కష్టపడి ఎదిగి కట్టర్ కేంద్ర మంతి స్థాయికి ఎదగడం ఎంతో గొప్పతనమని పేర్కొన్నారు. అంతటి గొప్ప వ్యక్తి కరీంనగర్ రావడం మనందరి అదృష్టమని తెలిపారు. కరీంనగర్ లోని 4 వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటలపాటు నీళ్లందించడం గర్వకారణమన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా కరీంనగర్ లో ఇరవై నాలుగు గంటలు నీటి సరఫరా చేస్తున్నామని చెప్పారు. కరీంనగర్ సిటీ మొత్తానికి 24 గంటలపాటు తాగునీళ్లందించేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి సాయం చేయాలని కోరారు. కరీంనగర్ లో డంప్ యార్డ్ తో ప్రజలు అల్లాడుతున్నారని, డంప్? యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పించాలని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించానని చెప్పారు. వేములవాడ




రాజన్న ఆలయాన్ని ప్రసాద్? స్కీంలో చేరుస్తున్నామని, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ లో చేరుస్తామని తెలిపారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.

# పదేళ్లలో మున్సిపాలిటీల గణనీయమైన అభివృద్ధి

**- మన పనితీరుకు కేంద్రం ఇచ్చిన అవార్డులే గీటు రాయి**

**-మళ్లీ మనమే గెలుస్తాం, కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి.**

**- సిరిసిల్లపై కాంగ్రెస్ సర్కార్ పగబట్టింది**

**సూర్య, రాజన్న సిరిసిల్ల:**



పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలన కాలంలో వందల కోట్ల నిధులతో మున్సిపాలిటీలను గణనీయంగా అభివృద్ధి చేశామని మాజీ మున్సిపల్ శాఖ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరి సిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీకాలం ముగించుకుంటున్న సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానిం చారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వం లో పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా తెలంగాణలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల స్వరూపాలను సమూలంగా మార్చి వేశామన్నారు. మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, రోడ్లు, స్మశానవాటికలు, కమ్యూనిటీ హాళ్లు, పార్కులు, మురికి కాలువలు లాంటి అభివృద్ధి పనులను ఒక్కొక్క మున్సిపాలిటీలో వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. దేశ జనాభాలో మూడు శాతం కన్నా తక్కువ ఉన్న తెలంగాణ రాష్ట్రం కేంద్రం ఇచ్చిన అవార్డుల్లో 30 శాతం దక్కించుకోవడం ద్వారా మున్సిపాలిటీలో పనితీరుకు అద్దం పడుతుందన్నారు. 2009లో తాను తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు సిరిసిల్ల నియోజకవర్గంలో విపరీతమైన తాగునీటి ఇబ్బందులు ఉండవని, గ్రామాల్లో పర్యటించాలంటేనే భయం వేసేది అన్నారు. మరో 20 ఏళ్ల తర్వాత కూడా సిరిసిల్ల వేములవాడలో ప్రస్తుతం జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుకుంటారని జోస్యం చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం లంగల ప్రభుత్వం అన్న కేటీఆర్, ఈ ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడని ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గంపై పగబట్టారని, గతంలో తాను మంజూరు చేసిన 40 కోట్ల నిధులను కూడా క్యాన్సల్ చేశారని ఆరోపించారు. పదవి కాలం పూర్తయిందని నిరాశ చెందవద్దంటూ పాలకవర్గ సభ్యులకు సూచించిన కేటీఆర్, ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరోసారి మీరే కౌన్సిలర్లుగా గెలుపొందుతారని ఆయన వెల్లడించారు. అంతకుముందు సిరిసిల్ల పట్టణంలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు కేటీఆర్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి తోపాటు రెండు మున్సిపాలిటీల పాలకవర్గ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులకు సంబంధించి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 25 జనవరి 2025


# జీవితంలో ఎదురయ్యే సమస్యలకి చదివే పరిష్కారం

## - జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటి ఛైర్మెన్ కమతం అంజయ్య

**సూర్య సిరిసిల్ల టౌన్**

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటి,స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెద్దూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు విద్యా ప్రాధాన్యతలను వివరిస్తు బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటి ఛైర్మెన్ కమతం అంజయ్య అన్నారు.విద్యనే బాలికల్ని అన్ని రంగా







ల్లో ముందంజలో ఉంచుతుందని, జీవితంలో ఎదురయ్యే సమస్యల బాలిక చదివే పరిష్కారమని,చైల్డ్ మ్యారేజ్ ల గురించి మాట్లాడుతూ వయస్సు నిండకుండానే పెండ్లి చేయడం చట్ట రీత్యా నేరమని పసి వయస్సులో బాలికలు చదువుకు దూరమైతే పెద్దలు వారిని పెండ్లికి దగ్గర చేస్తారని అన్నారు.ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించడం వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయనీ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ఎప్పటి కప్పుడు దృష్టి సారించి పిల్లలు తప్పు దారి పడకుండా చూడాలని కోరారు.హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ సంవత్సరం బాలిక విద్యపై పని చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల, ఖాజా నిజాముద్దీన్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తులు రమాదేవి,గుండెల్లి రవీందర్,తోట శ్రీనివాస్,జనగాం రాజమల్లు, లకావత్ ఉమా,నాగుల వీణ,బైరి వాణి శ్రీ,కడార్ల కల్పన,నందాల శంకర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

## - మండల రైతు సమావేశంలో చిలుక పెంటయ్య

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క రైతుకు అందించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ దేవాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన రైతు సంక్షేమ సంఘ సమావేశంలో పెంటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీ సమావేశంలో చెప్పిన విధంగా రెండు లక్షల రుణమాఫీ ప్రతి ఒక్క రైతుకు వర్తింపజేయాలని రేషన్ కార్డు లింక్ అప్ తో మండలంలో దాదాపు 400మంది రైతులకు రుణ మాఫీ కాలేదని అట్టి రైతులకు వెంటనే ప్రభుత్వం రుణమాఫీ చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. ఎన్నికల హామీల లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా పథకం ద్వారా ప్రతి సంవత్సరము పంట సాగు బడి కింద ఎకరాకు 15000 రూపాయలపెట్టుబడి సహాయం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాలో పడలేదని దానిని 12 వేల రూపాయలకు కుదించి ఇస్తామని చెప్పడం సరైనది కాదని వెంటనే ప్రభుత్వం చెప్పిన విధంగా పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు 15 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతులకు సబ్సిడీపై ఎరువులను, వ్యవసాయ పరికరాలను, ప్రభుత్వము అందించి రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల రైతు సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గ్రామసభలో రస బాస

## - అర్హులైన తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు

**సూర్య బోయినపల్లి**





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గ్రామసభలో బోయిన్పల్లి మండల్ కేంద్రంలో ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు భూమి లేని ఉపాధి కూలీల జాబితా చదువు వినిపించగా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయని అర్హులైన తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకుంటున్నా తమ పేరు జాబితాలో లేదని మహిళలు తెలిపారు. కొద్దిసేపు సభ రసా బస గా మారగా ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ ప్రస్తుతం జాబితా మాత్రమే అని అర్హులను గుర్తించి న్యాయం చేస్తామని జాబితాలో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాగా గ్రామస్తులు మాట్లాడుతూ జాబితాలలో అనవరుల పేర్లను తొలగించి అర్హులైన నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని కోరారు.

# గ్రామగ్రామాన బీసీ కమిటీల ఏర్పాటు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామగ్రామాన బీసీ కమిటీల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ సంఘాలను మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. 56% రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుచ్చ రాకేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజు, కార్యదర్శి అబ్బనవేని నరేష్, ప్రధాన సలహాదారుడు శీర్ల శ్రీనివాస్, ఆకుల మహేందర్ గౌడ్, యువజన అధ్యక్షులు దయ్యాల అంజి, కార్యదర్శి బండారి మహేష్, సోషల్ మీడియా ఇన్చార్జిలు రాయని శ్రీనివాస్, మోహన్, బోడ పృథ్వీరాజ్, కార్యవర్గ సభ్యులు దేశరాజ్, దేవయ్య, జోగినిపల్లి ప్రశాంత్, దేవరాజ్, దేవయ్య, సుతారి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌదీ అరేబియా ఇన్చార్జ్‌గా గడ్డం రమేష్

**సూర్య చందుర్తి**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా దేశ ఇన్చార్జ్‌గా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం రమేష్‌ని నియమిస్తూఆయనకు శుక్రవారం రోజున నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ ఉపాధి అవకాశాల కోసం కుటుంబాలను వదిలి సౌదీ అరేబియాలో ఉన్న బీసీలను ఐక్యం చేసి,వారికి ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్య పరిష్కరిస్తామని, వారికి అందుబాటులో ఉండేందుకు సౌదీ అరేబియాలో విధులు నిర్వర్తిస్తున్న గడ్డం రమేష్‌ను నియమించినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బిల్ల వాణి, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, గ్రామ అధ్యక్షులు చర్లపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి అందాస్ రమేష్, ఉపాధ్యక్షులు గడ్డం పెద్దరాజు, భూతల రాకేష్, కార్యదర్శి టేకుమట్ల ఎల్లయ్య, మేకల ఎల్లయ్య, అధికార ప్రతినిధి తూపతి పరుశరాం, కోశాధికారి గడ్డం నరేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శ్రీకాంత్, గౌరవ సలహాదారులు గొల్లపల్లి లింగా గౌడ్, వరికెల ముకుంధామ్, కార్యవర్గ సభ్యులు అమరబండ శ్రీకాంత్, అమరబండ జలంధర్, వేముల శ్రీనివాస్,బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే

**సూర్య సిరిసిల్ల టౌన్**



జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో డ్రైవర్స్ డేని పురస్కరించుకొని ఆర్టీసీ డ్రైవర్లకు సిద్ధార్థ స్కూల్ యాజమాన్యం తరఫున విద్యార్థిని,విద్యార్థులతో పాత బస్టాండ్ లో కేక్ కట్ చేసి పుష్పాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఏ. రమేష్ మాట్లాడుతూ బైకులు జాగ్రత్తగా నడపాలని అతివేగంగా నడపరాదని విద్యార్థిని విద్యార్థుల కు తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. డిపో మేనేజర్ ఏ.ప్రకాశరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజుకు సగటున 21మంది ప్రమాదాలకు గురవుతున్నారని అలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని డ్రైవర్లకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ జె.సుధాకర్,ఆర్టీసీ అధికారులు నక్క శ్రీనివాస్,వేణు,నరసయ్య, భీముడు,హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి,ట్రాఫిక్ సూపర్వైజర్ రామకృష్ణ,రామ్ రెడ్డి మల్లేష్,శేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయులు ముందస్తు జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే పాఠశాలలోని 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు నమూన ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో భాగంగా కొందరు విద్యార్థులు అభ్యర్థులుగా మిగతా విద్యార్థులు ఓటర్లుగా పాల్గొనడం జరిగిందని బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్, వేలిపై ఇంక్ మార్క్ మొదలగునవి వివరించడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు ఓటు యొక్క విలువ తెలుస్తుందని, భవిష్యత్తులో విద్యార్థులకు ఓటు హక్కు వచ్చిన తరువాత ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకొని మంచి నాయకుల్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, స్కూల్ డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య,పడాల సురేష్,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కేకే

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన జక్కని మహేష్, ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో గుండెపోటుతో మృతి చెందాడు.సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ప్రభుత్వపరంగా మంజూరైన 50వేల రూపా యల చెక్కును తహసిల్దార్ జయంత్,కేకే మహేందర్ రెడ్డిలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ), ఏఎంసి డైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్, జిల్లా కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,గుగ్గిళ్ళ భరత్ గౌడ్, గడ్డం మధుకర్ (చోటు), భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రామసభలు

**సూర్య రుద్రంగి**

ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలు మండలంలో కొనసాగుతున్నాయి. శుక్రవారం రుద్రంగి మండలం మానాల గ్రామపంచాయతీలో అధికారులు గ్రామ సభ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు నాలుగు పథకాలకు ప్రజలకు వివరించి దరఖాస్తులను స్వీకరించారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 25 జనవరి 2025



# పదవీ కాలం ముగిసినా ప్రజా సేవ నిరంతరం కొనసాగాలి

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రజా ప్రతినిదులు పదవీ కాలం ముగిసినా ప్రజా సేవ అనేది శాశ్వతం నిరంతరం కొనసాగాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ టౌన్ హాల్ లో శుక్రవారం జగిత్యాల పురపాలక సంఘం కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా కౌన్సిలర్ సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని సభ్యులను సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పురపాలక కౌన్సిల్ సమయంలో అనేక ముఖ్య కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసుకున్నాం అన్నారు.ముఖ్యంగా డబల్ బెడ్ రూం, నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాల,రైతు బజార్, పార్కులు,స్మశాన వాటి కలు,డివైడర్ లు, రహదారులు,సెంట్రల్ లైట్, మిని ట్యాంక్ బండ్,పట్టణం లో నలువైపులా



జోన్ల మార్పు,1000 మీ,లలో యావర్ రోడ్డు విస్తరణ, డంపింగ్ యార్డు, ఇలా అనేక కార్యక్ర మాలు జరిగాయన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే,అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ముఖ్య మంత్రికి మద్దతుగా ఉండి, పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని కలిసి పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని వివ రించారు.ఒక్కో వార్డులో దాదాపు 1 నుండి 2 కోట్ల పైగా పనులు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.జగిత్యాల పట్టణంలో కౌన్సిల్ పదవి ముగిసిన తరువాత ప్రజా ప్రతినిధుల కన్నా అధికారుల పాత్ర,వార్డు ఆఫీసర్ పాత్ర చాలా కీలకం అన్నారు.భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రతినిధులు, అధికారు లు పని చేయాలని సూచించారు. పట్టణ మాస్టర్ ప్లాన్,లె ఔట్ లను అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి,ఛైర్మెన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లిలో ప్రశాంతంగా గ్రామ సభ

## - అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఎంపిడివో స్వరూప

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామం లో శుక్రవారం ప్రజా పాలన గ్రామ సభ ప్రశాంతంగా జరిగింది. గ్రామ సభకు వచ్చిన ప్రజలతో గ్రామ పంచా యతి కార్యదర్శి శ్రీలత మమేకంగా ఆప్యాయంగా మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితాలో పేరు రాని వారు ఎవరు బాద పడాల్సిన అవసరం లేదు దరఖాస్తు చేసుకోండని చెప్పడంతో జాబితాలో పేరు రాని వారు దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో స్వరూప మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తుంది అని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలు



నిరంతరంగ కొనసాగుతాయి అని అన్నారు. ఇళ్లు లేని పేద వారికి ఎస్సీ ఎస్టీ లకు ఆరు లక్షల రూపాయలు మిగత వారికి ఐదు లక్షల రూపా యలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది రైతులకు పెట్టుబడి కోసం ఎకరానికి రెండు పంటలకు కలుపుకొని సంవత్స రానికి పండేండు వేల రూపాయలు భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరు తో సంవత్సరానికి పండేండు వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుంది రేషన్ కార్డులో పేరు లేని వారు నమో దు చేసుకోవాలని తెలిపారు. నాలుగు పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. జాబితాలో పేరు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో స్వరూప, గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీలత, సింగిల్ విండో డైరెక్టర్ గోగూరి మహిపాల్ రెడ్డి, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి స్థూపం

### - కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

**సూర్య, కోరుట్ల టౌన్**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టుల స్మారక స్థూపం ఏర్పా టు చేయడం హర్షణీయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల అమర వీరుల స్థూపం ఏర్పాటుకు శుక్రవా రం ఆయన భూమి పూజ చేసారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలి స్టుల స్మారక స్థూపం ఎక్కడ లేదని ఇలాంటి మంచి ఆలోచన ఇప్పటివరకు ఎవరికి రాలేదని తనవంతు కృషిగా ఆర్థిక సాయం అందజేస్తానని,ఇలాంటి స్తూపం మొట్టమొదటిసారి కోరుట్ల పట్టణంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేస్తున్నందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లిఖార్జున్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్,జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అధ్యక్షులు శికారి రామకృష్ణ, అంజు గౌడ్, సలీం ఫారుఖి, ఇలియాస్ ఖాన్, సీనియర్ పాత్రికేయులు బలిజ రాజిరెడ్డి,ఎండి ముబీన్,సాజిత్ అలీ, భోగ నవీన్, గోరుమంతుల నారాయణ,గజం శంకర్,అల్లె సతీష్,లక్ష్మణ్, రాజేందర్, నామాల రాకేష్,చిరంజీవి,సాయికృష్ణ,ముసవీర్,మిట్టపల్లి రమణ, సంతోష్ ,వంగా ప్రభాకర్,మహమ్మద్ అలీ,హైమద్,నజ్జు,నవాబ్, నరేష్, సంతోష్, షికారి గోపి, మూర్తి,శంకరాచారి,వెంకన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయ కులు అన్నం అనిల్, మచ్చ కవిత, సోగ్రాభి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య -కోరుట్ల**

జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా నుండి జాతీయ రహదారి వెంబడి నంది చౌరస్తా వరకు విద్యార్థులు, ఉద్యోగులు, పుర ప్రముఖులు, ప్రజలచే భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఇట్యాల కిషన్ తెలిపారు. ర్యాలీ అనంతరం నంది చౌరస్తాలో విద్యార్థుల మానవహారంగా ఏర్పడి ఓటర్ల ప్రతిజ్ఞను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు దివాకర్ రెడ్డి, ఎన్ శ్రీనివాసు, మెట్పల్లి డిఎస్పి ఏ రాములు పాల్గొంటారని ఈ ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తాసిల్దార్ కోరారు.

## కోరుట్ల డిపోను సందర్శించిన కరీంనగర్ రీజినల్ మేనేజర్

**సూర్య-కోరుట్ల**

కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి.రాజు కోరుట్ల డిపోని శుక్రవారం సందర్శించి డిపోలో మొక్కను నాటినారు. అనంతరం డిపోలోని అన్ని సెక్షన్లను సందర్శించి ఉద్యోగులను ఉద్దేశించి పలు



సలహాలు సూచనలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్, ఆఫీస్ సూపర్డెంట్ గంగారాం, డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, అసి స్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ ఖాన్, ట్రాఫిక్, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలను సద్విని యోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తెలిపా రు. శుక్రవారం జగిత్యాల పట్టణ ంలోని 44వ వార్డులో ఆయన



ప్రజా పాలన గ్రామసభల్లో పాల్గొని కాలనీ ప్రజల నుండి దరఖాస్తులు స్వీక రించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారి అర్హతల మేరకు అధికారులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చుతారని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద వార్గాలకు నాలుగు పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలని భావిస్తుందన్నారు. వార్డు సభల ఇంచార్జ్ ఆఫీసర్ సాయికుమార్, అంగన్వాడి టీచర్లు తిరుమల దేవి, గజాల జబీన్ ఉన్నారు.

## మానవీయ విలువలకు భంగం కలగకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య- కోరుట్ల**



మానవీయ విలువలకుభంగం కలగకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్వేచ్ఛ సాహితీ సామూహిక సేవా సంస్థ అధ్యక్షుడు రాస భూమయ్య అన్నారు. గురువారం రాత్రి సంస్థ ఆధ్వర్యంలో 9వ వార్షికో త్సవం సందర్భంగా పట్టణంలోని సి ప్రభాకర్ భవనంలో గత ఎనిమిది సంవత్సరాల లో సంస్థ చేసిన కార్యక్రమాలు సంస్థ నివేదికను ఆహుతులకు వినిపించారు. ఈ సందర్భంగా విద్య వైద్య ఆరోగ్య సామాజిక సేవలు అం దించి నైపుణ్యాన్ని కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు.మతాలు వేరైనా మనమంతా ఒకటే అనే మానవుడే మాధవుడు అని ప్రతి మనిషి గ్రహించే అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు శ్యాంసుందర్, ఆనందం,మౌలానా,మజీం, కాసిం,ఇమామ్, కోటారికారి చినరాజన్న, చిన్న విశ్వనాథం, ఇలియాస్ ఖాన్,రాచకొండ పెద్ద దేవన్న, భూపెల్లి నాగేష్, రుద్ర నాగరాజు,శ్యామ్, దిలీప్, గోపి, మారుతి, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందజేసింది కేసీఆర్

### - ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్పల్లి**

తెలంగాణ ప్రజలు అడగకముందే ప్రజలకు ఏవి అవసరం ఉన్నాయో గ్రహించి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి



కేసీఆర్ మాత్రమేనని. అడగకముందు అన్నం పెట్టాడని. కానీ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల పేరుతో ప్రజలను అడుక్కునే వారిని చేశాడని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవా రం పట్టణంలోని 21 వార్డులో చేపట్టిన ప్రజా పాలన వార్డు సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు మాకు పథకాలు కావాలని ఎవరిని అడుకోవద్దని రుబాబ్గా అవసరం ఉన్న వాటిని అందజేయాలని తీసుకోవాలని. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ అడగకముందే అన్నీ ఇచ్చాడని. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిం చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ మోహన్, కౌన్సిలర్ భీమనాతి భవాని సత్యనా రయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస ఆంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని మార్కెట్ లో గల శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయం లో శుక్రవారం రోజున హుండీ లెక్కించారు. హుండీ ద్వారా రూ 4,25,793 సమకూరినట్లు ఆలయ ఈవో రంగు రవి కిషన్, పెద్దపల్లి డివిజన్ పర్యవేక్షణ అధికారి ఆర్.సుజాత తెలిపారు. హుండీ లెక్కింపులో ఫౌండర్ ట్రస్టీలు మంచాల రాంగోపాల్,బాశెట్టి లవకుమార్, గౌరిశెట్టి రాజు అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, ఆలయ సిబ్బంది భక్త బృందం పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో పరాక్రమ్ దివస్ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో నేతాజీ 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో పరాక్రమ్ దివస్ వేడుకలను ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ప్రారంభించారు. రవి అస్తమించని బ్రిటీష సామ్రాజ్యాన్ని గడగడ లాడించి భారత స్వాతంత్ర సమరంలో తన ప్రాణాలు సైతం పక్కన పెట్టి పోరాడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఘట్టాలను, సాహసోపేతమైన సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు చిన్నారులు తమ నాటికలు మరియు ఉపన్యాసాల ద్వారా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేతాజీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని యావత్ భారతదేశం తన పోరాట స్మృతులను నెమరు వేసుకుంటూ పరాక్రమ్ దివస్ వేడుకలు నిర్వహించుకుంటాము. దేశ భక్తిని నర నరాణ జీర్ణించుకుని దేశం కోసం జీవితాన్ని అర్పించి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆజాద్ హిందూ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పరచి స్వాతంత్ర్య పోరాటం చేసి అనూహ్యంగా విమాన ప్రమాదంలో గాయపడి అసువులు బాసిన మన అతివాద నాయకుడు మన నేతాజీ అని అతని పోరాట పటిమను గుర్తు చేస్తూ నేతాజీకి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. నేతాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యా ర్థులను పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, రాకేష్, వినోదరావు, టి. యస్పి, రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో వెలిచాల రాజేందర్ రావు ఎన్నికల ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఢిల్లీలోని నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి తరఫున రాజేందర్ రావు ప్రచారం చేశారు. పలుచోట్ల జరిగిన ప్రచార సభల్లోనూ ప్రసంగించారు. ఓటర్లతో మమేకమవుతూ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరి గెలుపు కోసం రాజేందర్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలు ప్రచార కార్యక్రమాల్లో రాజేందర్ రావు మాట్లాడుతూ విద్యావేత్త, సమస్యలపై అవగాహన ఉన్న నేత, కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరిని నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గం నుంచి ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రోహిత్ చౌదరి ప్రజా నేత అని, ఉన్నత విద్యావంతుడు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపే ఆయనను ప్రజలంతా గెలిపించుకో వాలని కోరారు. రోహిత్ చౌదరి లాంటి నేతలూ రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. మంచి నేతగా, నిజాయితీగా వ్యవహరించే నేతగా పేరు సంపాదించిన రోహిత్ చౌదరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలంతా సహకరించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని, విద్య వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రోహిత్ చౌదరిని ప్రజలంతా ఆదరించాలని, అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## అల్ఫోర్స్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా నాలెడ్జ్ హబ్ దినోత్సవం, జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సామాజిక అవగాహన పెంపొందించాలని మరియు వారికి అన్ని రకాలుగా చేయూతనివల్సిన అవసరం ఎంతగానో ఉందని అదే విధంగా సమాజంలో బాలికల పాత్ర చాలా విశిష్టమైనదని, వారిని అన్ని రకాలుగా సంరక్షించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ప్రైమరీ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ఆల్ అల్ఫోర్స్ నాలెడ్జ్ హబ్, జాతీయ బాలికల దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సంప్రదాయబద్ధంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా వాటిలోని విషయాలను సమగ్రంగా & విశ్లేషణాత్మకంగా తెలియపరచినట్లయితే పలు విషయాలపై పట్టు సాధించిన వారే కాకుండా వివిధ రంగాలలో విజయాలను చాలా సులభంగా నమోదు చేసుకున్నందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే పలు విషయాల పట్ల చాలా సమగ్రంగా విషయాలను తెలిసి తెలియపరచినట్లయితే పై చదువులలో వారికి విషయాలు చాలా సులభంగా అర్థమవడమే కాకుండా విజయాలను చాలా సునాయాసంగా నమోదు చేయగలుగుతారని చెప్పారు. తల్లి దండ్రులు సైతం వారి పిల్లలకు ఇష్టమైన రంగాలలో విద్యను అందించి వారికి తగిన వనరులు కల్పించి విజేతలుగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వారు హర్షం వ్యక్తం చేశారు.

## పిఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం గంగాధర మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ను చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు కొరత లేకుండా పదోన్నతుల ద్వారా టీచర్లను భర్తీ చేశామని పేర్కొన్నారు. పి ఆర్ టి యు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వము విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అట్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల ఆనందం, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక కిషన్, గంగాధర మండల శాఖ అధ్యక్షులు మొగిలి కాంతయ్య, ప్రధాన కార్యదర్శి ఇరుగురాల ప్రశాంత్, గంగాధర్ మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోమటి శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గౌడిశాల మహేందర్, మొగిలి శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, పుర్మాని ప్రభాకర్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, తునికి భూపతి, బూట్ల కనకయ్య, భూక్య ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా న్యాయవాదుల టగ్ ఆఫ్ వార్ గేమ్

**సూర్య కొత్తపల్లి**



రిపబ్లిక్ డే పురస్క రించుకొని న్యాయ వాదుల టగ్ ఆఫ్ వార్ పోటీలలో మొత్తం ఆరు టీము లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో ఫైనల్లో టీం ఏ ఎఫ్ టీంతో తలపడగా చివరిగా విజేతగా ఏ టీం నిలి చింది. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ ప్రధాన న్యాయమూర్తి ప్రతిమారెడ్డి ప్రారంభించారు. వారితో పాటు మెజిస్ట్రేట్ లో సరళరేఖ హేమలత పాల్గొ న్నారు. ఈ కార్యక్రమాన్ని 200 మంది న్యాయవాదులు వీక్షించారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పివి రాజ్ కుమార్, మహేందర్ రెడ్డి గారు, కార్యవర్గ సభ్యులు, జూనియర్ సీనియర్ న్యాయవా దులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్ గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహిం చినందుకు న్యాయవాదులందరూ బెజ్జంకి శ్రీకాంత్ని ప్రశంసించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామం మనకు వరంగల్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ కు చెందిన రుద్రోజు గౌతమి (30) దుర్మరణం పాలయ్యారు. మృతురాలు భర్త, తన ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి కరీంనగర్ నుండి వారి యొక్క యాక్టివాపై అన్నారం వస్తుండగా అలుగునూర్లోని లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ సమీపాన ఏదో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో బండి వెనకాల కూర్చున్న గౌతమి కింద పడిపోగా ఆమె తలపై నుండి పోవడం వలన మృతురాలు అక్కడికక్కడే చనిపోయినది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎల్ఎండి కాలనీ ఎస్సై వివేక్ తెలిపారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ప్రతి శుక్రవారం రామాయణం తరగతులు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్లో CA తణుకు మహేష్ విద్యార్థులకు భగవద్గీత, రామాయణం గూర్చి ప్రతి శుక్రవారం తెలియ చేస్తున్నారు. ప్రతి శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మహేష్ రామాయణం గురించి రామాయణంలో నుండి మనం నేర్చుకోవాల్సిన విషయాలను తెలియజేశారు. తదనంతరం విద్యార్థులకు ప్రహేళిక నిర్వహించడం జరిగింది. ఈ ప్రహలికలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహ కార్యదర్శి కొండా గంగాధర్, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సభ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సభలో భాగంగా జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళలకు బాలింతలకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత చూపరాదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి తీస్తే 1098 నెంబర్ కి కాల్ చేయాలని తెలియజేశారు. అలాగే గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ డి.హెచ్.ఈ. డబ్ల్యు సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, ఉపయోగించుకోవాలని తెలిపారు అదే విధంగా మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నూతన అంగన్వాడీ టీచర్స్, ఆశాలు కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

## డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల 31, ఫిబ్రవరి 1 తేదీలలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ (సింగిల్స్), షాట్ పుట్ 100 మీటర్ రన్నింగ్ పోటీలను నిర్వహించబడును. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఔత్సాహిక వంతులైన క్రీడాకారులు పాల్గొనడం కోసం ముందుగా ఆర్గనైజర్ ధర్మక్షేత్రం యువజన సంఘం, అధ్యక్షులు ముత్తునూరి హరీష్-9014060032 నెంబర్కి ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. జిల్లాలోని 29 సంవత్సరాలలోపు యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మనిషి ఎదుగుదలను నిర్దేశించేది చదువు

**సూర్య కొత్తపల్లి**

మనిషి ఎదుగుదలను నిర్దేశించేది చదువు ఒక్కటే అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే భవిష్యత్ తరాలకు ఎంతోగాను ఉపయోగపడే మహోన్నతమైన వ్యక్తులు అని అన్నారు. ప్రాథమిక స్థాయి నుండి అన్ని అంశాల మీద పూర్తి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# సర్వాయి పాపన్న చరిత్రను దేశానికి చాటి చెప్తాం

**- సర్వాయిపేటను టూరిజం సర్కిల్‌గా మారుస్తాం**

**- సర్వాయి కోట అభివృద్ధి శంకుస్థాపనలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య సైదాపూర్**

సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను దేశానికి చాటి చెపుతామని, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలోని సర్వాయి కోటను టూరిజం సర్కిల్ గా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలో రూ.4 కోట్ల 70 లక్షలతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోట పర్యాటక అభివృద్ధికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్వాయిపేట కోటగుట్టపై సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాబోయే తరాలు సర్దార్ పాపన్న తెలివి, ధైర్యం, తెగువను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అరాచకానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి సామాజిక న్యాయం కోసం పోరాడిన సర్వాయి పాపన్న నేలనీ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడి హనుమంతుని గుడి, మహమ్మదాపూర్ గుట్ట, మహాసముద్రం గండినీ అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని టూరిజం సర్కిల్ గా మారుస్తామని తెలిపారు. సర్వాయి కోట పనులు పూర్తయ్యాక ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవం చేస్తామని, మరిన్ని నిధులతో మరో దశ అభివృద్ధినీ కొనసాగిస్తామని తెలిపారు. ఇక్కడి ప్రాంత ప్రజల జీవన స్థితిగతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ టూరిజం శాఖ నుండి సర్వాయి పాపన్న కోట అభివృద్ధికి



నాలుగు కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. టూరిజం అభివృద్ధి అయితే చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చేందుతాయని తెలిపారు.

**- వెన్నంపల్లిలో సహకార సంఘ భవనం, గోదాం ప్రారంభం**

వెన్నంపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన కార్యాలయం ప్రారంభించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి విభాగం నుంచి వచ్చిన తాను సహకార రంగంలో సేవ చేశానని అన్నారు. రైతు బిడ్డనైన తనకు రైతు అవసరాలు తెలుసని అన్నారు. రాజకీయాలకు, సహకార సంఘాలకు సంబంధం లేదని, సహకార సంఘాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. వరద కాలువ ఫేస్ 2 ద్వారా సైదాపూర్, చిగురుమామిడి మండలాలకు సాగునీరు అందించనున్నని తెలిపారు. గౌరవెల్లి నుండి భీమదేవరపల్లి మండలానికి, దేవాదుల ద్వారా ఎల్కతుర్తి మండలానికి నీరు అందిస్తామని వివరించారు. రెండు లక్షల రూపాయల లోపు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశామని, రెండు లక్షల పైన ఉన్న రుణాలన్నీ మాఫీ చేస్తామని తెలిపారు. పంట వేసినా వేయకుండా రైతు భరోసా అందిస్తామని, ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అట్టి విధాలా కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్నా తన వద్దకు తీసుకురావాలని కోరారు.

**- మోడల్ స్కూల్ అభివృద్ధికి రూ.60 లక్షలు**

సైదాపూర్ లోని మోడల్ స్కూల్లో అభివృద్ధి పనులకు 60 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మోడల్ స్కూల్ ని సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడారు. గతంలో వచ్చిన వరదను దృష్టితో ఉంచుకొని మోడల్ స్కూల్ కాంపౌండ్ వాల్ కోసం రూ.48 లక్షలు, వంట గది, టాయిలెట్ల నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరు చేస్తున్నామని అన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం తరపున ఇప్పటికే విద్యార్థులందరికీ సులు పంపిణీ చేసినట్లు తెలిపారు. డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టలలో కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు చదువుకొని వివిధ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, సహకార సంఘం అధ్యక్షులు వెంకటరెడ్డి, తిరుపతి రెడ్డి, తెలంగాణ గౌడ్ సంఘం అధ్యక్షులు భువనగిరి యాదగిరి గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బేరాల గోపాలరావు, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభలో ప్రోటోకాల్ రగడ..

**- జువ్వాడి వర్సెస్ కల్వకుంట్ల- సభ జరుగుతుండగా వచ్చిన జువ్వాడి**

**- ఎందుకు వచ్చావు అని ప్రశ్నించిన ఎమ్మెల్యే - ఇరువర్గాల వాగ్వాదం**

**- అసహనం వ్యక్తం చేసిన ప్రజలు**

**సూర్య మెట్‌పల్లి:-**

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన వార్డు సభలో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. సభ జరుగుతుండగా అక్కడికి వచ్చిన జువ్వాడి ని ఎమ్మెల్యే ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎందుకు వచ్చావు అని ప్రశ్నించాడు. దీంతో ఇరువు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇద్దరూ నాయకులు ఏకమవ్వడంతో వివాదం సద్దుమణిగింది. వివరాల్లోకి వెళితే...పట్టణంలోని 21వ వార్డులో ప్రభుత్వ ఆదేశానుసారం మున్సిపల్ లబ్ధిదారుల జాబితా ప్రకటించేందుకు అధికారులు ప్రజాపాలన వార్డు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు అయితే ఎమ్మెల్యే మాట్లాడుతుండగా అక్కడే ఉన్న కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రతిచోట కొందరు



కాంగ్రెస్ నాయకులు అనవసరంగా గొడవలు సృష్టిస్తున్నారని గొడవలు సృష్టించడం సరైనది కాదని నచ్చచెప్పుతూ సముదాయిస్తుండగా సభ మధ్యలోకి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తన అనుచరులతో చేరుకున్నారు. దీంతో మరింత అసహనానికి గురైన ఎమ్మెల్యే ప్రభుత్వ అధికార కార్యక్రమానికి అనుమతి లేకుండా ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎలా వస్తారని నరసింగరావును ప్రశ్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ప్రోటోకాల్ కు విరుద్ధంగా రాలేనని ఇద్దరం కలిసి వేదికను పంచుకొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఉద్దేశంతో వచ్చానని జువ్వాడి నరసింగరావు చెప్పగా. ప్రతిచోట గౌరవం ఇస్తున్నానని ఇద్దరం కలిసి ప్రజలకు అభివృద్ధి పథకాలు చేర వేసేందుకు కలిసి పని చేయాలని అనుకుంటున్నాను అని ఎమ్మెల్యే సంజయ్ అనడంతో గొడవ సద్దుమణిగి ఎమ్మెల్యే సంజయ్, జువ్వాడి నరసింగరావు లు ఒకే వేదిక పంచుకొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అయితే వార్డు సభకు హాజరైన ప్రజలు వార్డు సభతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని నాయకులు తమ బలాలు చూపెట్టుకునేందుకే సభను ఏర్పాటు చేసి సమయం వృధా చేశారని అసహనం వ్యక్తం చేశారు.



# ఉరివేసుకొని మహిళ మృతి

**సూర్య మేడిపల్లి/బీమారం**

మండల కేంద్రానికి చెందిన చెరుకూరి లక్ష్మి52అనే మహిళ గత ఐదు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు ఆస్పత్రుల చుట్టు తిరిగినా నయంకాక పొగా,గత మూడు సంవత్సరాలుగా కొడుకు,కోడలు తో గొడవలు కాగా జీవితం పై విరక్తి చెంది శుక్రవారం రోజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా మృతురాలి కూతురు గుడ్ల స్వప్న పిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ రాజ్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలుకు ఇద్దరు కూతుర్లు,ఒక కొడుకు.కొడుకు ఉపాది కోసం గల్ఫ్ లో ఉంటున్నాడు.భర్త కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు



సూర్య ఎఫెక్ట్

# విద్యుత్ బ్రేక్ అవ్వకుండా 'బ్రేకర్' నిర్మాణం ప్రారంభం

**-రూ.5 లక్షల నిధులతో...**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ లోని 33/11 కే.వీ సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్ నిర్మాణం పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 12 ఆగస్టు 2024 న సబ్ స్టేషన్ లో "బ్రేకర్ లేక బ్రేక్ అవుతున్న విద్యుత్" అనే సూర్య కథనం ప్రచురించడం జరిగింది. దీంతో ఎన్.పీ.డీ.సీ.ఎల్ అధికారులు నూతన బ్రేకర్ కు నిర్మాణం కు ప్రతిపాదనలు పంపగా, అక్కడనుండి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రత్నాపూర్ టౌన్ కు, రత్నాపూర్ అగ్రికల్చర్ కు, పన్నూరు, రాంనగర్ కు కలిపి, జే.ఎన్.టీ.యు ఇంజనీరింగ్ కాలేజీకి ప్రత్యేకంగా ఫీడర్లు ఏర్పాటు చేశారు. కాగా ఇక్కడ రత్నాపూర్ టౌన్, అగ్రికల్చర్ కలిపి ఒకే బ్రేకర్ మీద ఉంచారు. దీంతో ప్రతినిత్యం రత్నాపూర్ లో విద్యుత్ ట్రిప్ అవుతుంది. ఈ విషయంలో ఎస్.ఈ మాధవరావు, మంథని డీ ఈ వి.ప్రభాకర్,ఏడీఈ ఐ. కనకయ్య,ఏ.ఈ కోరేండ్ల.మహేందర్ రెడ్డి లు చొరవ చూపగా,వీరి ప్రతిపాదనలతో టెండర్లు పిలిచారు. రూ.5 లక్షల నిధుల కేటాయించారు. ఈ మేరకు రత్నాపూర్ టౌన్ నుండి రత్నాపూర్ అగ్రికల్చర్ ఫీడర్ కు ప్రత్యేకంగా బ్రేకర్ నిర్మిస్తున్నారు. ఇక దీంతో రాబోయే కాలంలో విద్యుత్ కు అంతరాయం ఉండదు. నూతన బ్రేకర్ నిర్మాణం పట్ల వినియోగదారులు,గ్రామ ప్రజలు,తాజా, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి

**- దాతలు ముందుకు రావాలి**

**- బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక పూజలు చేశారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వచ్చేనెల 3 నుంచి పదో తేదీ వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్రహ్మోత స్వాల సమయంలో భక్తులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.గతేడాది మాదిరి దాతలు కూడా ముందుకొచ్చి స్వామివారి సేవకు విరాళాలు అందించాలని కోరారు. గతేడాది దాతలు విరాళాలతోనే వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూట్లను మళ్లించి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.బ్రహ్మోత్సవాలను లోకల్ కేబుల్ టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు విరాళాలను ప్రకటించారు. సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుచిత్ర, ఈవో సుధాకర్, పలువురు దాతలు, నాయకులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - పథకాల అమలులో ఆందోళన చెందవద్దు - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక కోసం వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26వ తేదీ నుండి ప్రారంభం కానున్నదని వెల్లడించారు. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు



లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ.12 వేలు ఇస్తామని వెల్లడించారు.ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా గ్రామ సభలలో దరఖాస్తు చేసి పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. గ్రామ,వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు.నాలుగు గోడల మధ్య దరఖాస్తులు పరిశీలించకుండా ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులను ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగదాని తెలిపారు. గతంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇందిరమ్మ ప్రభుత్వన్నీ మీరు ఆశీర్వాదలు అందజేశారనీ అన్నారు.శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో ఫాజిల్ నగర్, చందుర్తి ప్రాజెక్టుల నిర్మాణం 2009 మునుపే మన ప్రాంతంలో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాం అన్నారు.గత పది సంవత్సరాలుగా పడవు పద్ద ప్రాజెక్టులను మీ బిడ్డ పూర్తి చేస్తున్నాడనీ తెలిపారు.గెలిచిన సంవత్సరం లోనే మల్లిపల్లి ప్రాజెక్ట్ పనులను ప్రారంభం చేసుకున్నాం ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఆనాడు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని అనేక పథకాలను అమలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కొందరు వాటిని చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతు న్నారని గత పది సంవత్సరాల లో కనీసం ఒక పేదవాడికైనా రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో 1 లక్ష 79 వేల కోట్లు పెట్టుబడులను తీసుకువచ్చారని దాని ద్వారా 40,000 పై చిలుకు ఉద్యోగాలు లభిస్తాయి అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**- జిల్లా విద్యాధికారి రాము**

**సూర్య, రాయికల్**



బాలికలు విద్యతో పాటు సమాజం లో అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు రాయికల్ మండలంలోని ఉప్పు మడుగు కస్తూర్బా విద్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు,నాటికలు, ఉపన్యాసం వంటి వివిధ అంశాలపై పోటీలను నిర్వహించి,బహుమతులను అందజేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి రాము హాజరై మాట్లాడుతూ కస్తూర్బా విద్యాలయాలలో ఉన్నతమైన విద్య బాలికలకు అందుతున్నదని, విద్యతోపాటు కళ,సాహిత్య,సామాజిక,క్రీడా తదితరరంగాలలో రాణించి తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన బాలికలకు బహుమతులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా వేసిన రంగవల్లులు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని శోభారాణి,జిసిడిఓ పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళకు బయలుదేరిన స్థానిక వ్యాపారస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రయోగలో జరుగుతున్న మహా కుంభమేళకు శుక్రవారం స్థానిక వ్యాపారస్తులు తరలి వెళ్లారు. కలవచర్ల, సెంటినరీ కాలనీ, రత్నాపూర్, నాగపల్లి, బేగంపేట, గోదావరిఖనికి చెందిన పలువురు రెండు వాహనాల్లో మహాకుంభ మేళకు రోడ్డు మార్గంలో వెళుతున్నారు. పెద్దపల్లి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మాదూరి వినోద్ కుమార్, జిల్లా ట్రెజరర్ పోలు సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బొద్దుల జగన్,రామగిరి మండలం కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.బాపు, ప్రధాన కార్యదర్శి బుడిగె శ్రీధర్, ట్రెజరర్ చింతం కిరణ్ కుమార్, బోదుల సురేష్,డాక్టర్ అశోక్, డాక్టర్ శ్రీనివాస్‌లు తరలివెళ్లారు.

## ఆత్మీయ భరోసాలో ఉపాధి హామీ సహాయకులపై విమర్శలు?

**- అనర్హులను ఎంపిక చేశారంటూ ఆరోపణలు?**

**సూర్య, ఎండపల్లి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల హామీల్లో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమిలేని నిరుపేద కుటుంబాలకు సంవత్సరానికి 12వేల రూపాయలను ప్రభుత్వం అందజేయనుండడం తో భూమిలేని నిరుపేద రైతులు ఎంతో ఆశతో దరఖాస్తులు చేసుకున్నారు.కానీ ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పనిచేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనను ఆసరాగా చేసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు నచ్చిన వారిని ఈ పథకంలో చేర్చుతూ అనర్హులను ఎంపిక చేస్తున్నట్లు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్న తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఎంపిక చేయలేదని మండల వ్యాప్తంగా లబ్ధి దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి ఉపాధి హామీ ద్వారా పని చేసిన భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందేటట్లు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లో పంపిణీ

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీ దేవిపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసినట్లు తేజస్ ఫౌండేషన్ నిర్వాహకులు అటుకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కుల సంరక్షణ, బాలల హక్కుల పరిరక్షణ కొరకై 1098 వంటి వాటి గురించి వివరించారు. పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100, సఖి వన్ స్టాప్ సెంటర్ 181, వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ నంబర్ 14567 వంటి సంరక్షణ చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే ప్లాస్టిక్ వాడటం తగ్గించడం ఎలక్ట్రానిక్ వేస్టేజ్ పైన పిల్లల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి, రజిత,శారద విద్యార్థులు పాల్గొన్నారు.

## అనర్హులను ఎంపిక చేస్తే అధికారులే బాధ్యత వహించాలి

**- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య, సారంగాపూర్**



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలోఅమలులో అనర్హులను ఎంపిక చేస్తే అధికారులే బాధ్యత వహించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీల హామీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల వంటి పథకాల అమలు చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారు లక్ష యాభై వేల రూపాయల వార్షికాదాయం గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించబడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామసభలో వివిధ పథకాలను పేర్లు రానివారు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవడం ద్వారా అర్హులను ఎంపిక చేయబడుతుందని అన్నారు. 6 గ్యారంటీల పథకాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, డిప్యూటీ తహసిల్దార్ రాజశేఖర్, సింగిల్ విండో అధ్యక్షు లు ఎలేటి నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సర్వ శ్రేష్ఠ, నాయకులు పొంపర్తి రంజిత్, బేర మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల విద్యను అందరూ ప్రోత్సహించాలి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవా రం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు పొన్నం రమేష్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన తర్వాత అనేక ఆంక్షలు విధిస్తున్నారని,వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి సారించే దిశగా భారత ప్రభుత్వం,స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం 2008 జనవరి 24న ప్రారంభించడం జరిగిందన్నారు. సమాజంలో బాలికలు ఎదుర్కొం టున్న సమస్యల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి ఈ కార్యక్ర మాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. బాలికల గురించి అసమానత్వం విద్య,పోషణ, చట్టపరమైన హక్కులు,బాల్యవివాహాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తు న్నారని, అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రేమలో వ్యత్యాసాన్ని చూపకూడదని అన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, మల్లేశం,గంగ జమున,సత్యనారాయణ,అలీ, రాజా, నాగరాజు, తిరుమల, సామల గంగాధర్, వనిత, పారిపెల్లి గంగాధర్, యాస్మిన్, ఫాతిమా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు

**సూర్య-కోరుట్ల రూరల్**



పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.శుక్రవారం మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇప్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో దళారి వ్యవస్థకు చోటు లేదని ఏ పనినైనా పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామంలో సిసి రోడ్డు శిథిలావస్థలో ఉండడంతో కాంట్రాక్ట్‌తో మాట్లాడి తారు రోడ్డును వేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కొంతం రాజం, స్పెషల్ ఆఫీసర్ నరేష్, గ్రామ సెక్రెటరీపృథ్వి, ఏఈఓ.శ్రీహరి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు అచ్చ లావణ్య, గోపి, సురేష్, ప్రియాంక సురేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్, కిషన్ సేల్ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,అంగన్వాడి టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకులం.. విద్యార్థులకు వరం

## - ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
## - కె. సురేష్, మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల ప్రాంతీయ సమన్వయ అధికారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నైపుణ్యంతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన భోజనంతో పాటు, వసతుల కారణంగా గురుకులాల్లో ప్రవేశాలకు పోటీ నెలకొంది. సాధారణంగా ప్రవేశ పరీక్ష ఆధారంగా సీట్లు నిర్వహిస్తారు. కాగా మైనార్టీ గురుకులాల్లో పరీక్ష నిర్వహించకుండానే నేరుగా ప్రవేశాలు కల్పించనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి మైనార్టీ గురుకుల పాఠశాల, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఐదో తరగతిలో నూతన ప్రవేశాలతో పాటు 6,7, 8 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీకి దరఖాస్తు చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసి, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసితో పాటు పలు వృత్తివిద్యా కోర్సుల్లో సీట్లు భర్తీ చేయనున్నారు. ఎలాంటి రుసుములు లేకుండా ఆన్లైన్‌లో (tmreistelangana.cgg.gov.in) ఆఫ్ లైన్లో ఆయా పాఠశాలలు లేదా కళాశాలల ప్రిన్సిపాళ్ల వద్ద ఫిబ్రవరి 15వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించవచ్చు.

**- రిజర్వేషన్ల వారీగా సీట్ల కేటాయింపు**




ఉమ్మడి జిల్లాలో మొత్తం 24 మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళా శాలలు ఉన్నాయి. ఐదో తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 10, ఎస్టీలకు 3, ఓసీలకు చొప్పున, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మైనార్టీలకు 30, బీసీలకు ఎస్సీలకు 2, ఎస్టీలకు 2 ఓసీలకు ఒక సీటు చొప్పున కేటాయిస్తారు. ఇంటర్లో ఎంపీసి, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ, వొకేషనల్ కోర్సుల్లో ప్రథము సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.

**- ఎంపిక విధానం**

ఐదో తరగతితో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 75 శాతం సీట్లు మైనార్టీలకు, 25శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కేటగిరీలకు కేటాయిస్తారు. మైనార్టీకోటాలో మొదట దరఖాస్తు చేసిన వారికి మొదటి ప్రాధాన్యతా క్రమంలో, మిగిలిన కేటగిరిలకు డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తారు. 6,7,8 తరగతుల్లో ఖాళీ సీట్లను మైనార్టీ విద్యార్థులతో మాత్రమే భర్తీ చేస్తారు.

**- సద్వినియోగం చేసుకోవాలి**
**కె. సురేష్**



ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను 60 విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. మైనార్టీలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇక్కడ మెరుగైన బోధనతో పాటు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. పలు అంశాల్లో విద్యార్థులు పట్టు సాధించేందుకు ప్రత్యేక తరగతులు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది వరం.

# ప్రజల మనిషి బిరుదు రాజమల్లు

## - ఆయన లేని లోటు తీర్చలేనిది
## - సుల్తానాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహా ఆవిష్కరణ

**సూర్య- సుల్తానాబాద్**

ప్రజల మనిషి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు లేని లోటు తీర్చలేనిది అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందిన రాజమల్లును ప్రజల్లో చిరాస్మరణీయులుగా నిలిపేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు తన సొంత ఖర్చులతో సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ప్రధాన కూడలి వద్ద స్వర్గీయ బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి శుక్రవారం ఎమ్మెల్సీ బాను ప్రసాదరావు తో కలిసి ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ సమీపంలో రాజమల్లు స్మృతి వనం వద్ద ఆయన కుటుంబ సభ్యులతో నియోజకవర్గ నేతలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణా రావు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం స్థానిక సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే



ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లుకు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. రాజమల్లు రాజకీయంగా ఎన్నో ఒడిదొడుగులకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తన గెలుపులోను రాజమల్లు కీలక పాత్ర పోషించారని, కానీ కొద్దిరోజులకే ఆయన అకాల మరణం పొందడం తనను ఎంతో బాధించిందన్నారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆలోచనలను అనుసరిస్తామన్నారు. ఆయన కుటుంబానికి రాజకీయంగా తాను, తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. బిరుదు రాజమల్లు అన్న మరణం మాకు తీరని లోటు అని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. అనంతరం బిరుదు రాజమల్లు కుమారుడు బిరుదు కృష్ణ మాట్లాడుతూ తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించి తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావు తమ కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు చందుపట్ల రాంరెడ్డి, కోరుకంటి చందర్, బిరుదు సుశీల, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కోఆర్డినేటర్ కందుకూరి ప్రకాష్ రావు, సయ్యద్ ముస్రత్, ఉప్పు రాజు, నూగిళ్ళ మల్లయ్య, ఆకుల నర్సయ్య, దానాయక్ దామోదర్ రావు,చిలుక సతీష్, వేగోళం అబ్బాయ్య గౌడ్ సమా రాజేశ్వర్ రెడ్డి, గజనవేణి సదయ్య, బొజ్జ శ్రీనివాస్, కదర్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజమల్లు పూర్వ స్నేహితులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రఘుపాల్ రెడ్డికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో శుక్రవారం గౌడ్ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షునిగా ఎన్నికైనా ఎక్కటి రఘుపాల్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు గ్రామంలోని పలు విషయలు, ఇతర సమస్యలను అధ్యక్షుడి దృష్టికి తీసుకురావడం జరిగింది. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎక్కటి రఘుపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి సమ్మయ్య, తాళ్లపెల్లి రవి, పెరుమాండ్ల సమ్మయ్య, దొమ్మాటి రాజు, పల్లె స్వామి, తాళ్లపెల్లి ఐలయ్య, పెరుమాండ్ల రాజయ్య, దొమ్మాటి మధుకర్, తాళ్లపెల్లి రాకేష్ తదితరులు హాజరయ్యారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం సోయం రాజు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సోయం రాజు గణేష్ నగర్ లో నివసించేవాడు. ఆయన భార్య శిరీష, ఇద్దరు కుమారులు, ఒక కూతురు కలదు. రాజు మతిస్థిమితం లేని వ్యక్తి, అనారోగ్యానికి గురికావడంతో మద్యానికి బానిస అయ్యాడని తెలిపారు. పిట్స్ వ్యాధి అతనికి ఉందని, గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్ళాడని, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు పోలీసులకు తెలిపారు. మృతుడి భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రమంత్రి కట్టర్ పబ్లిక్ మీటింగ్‌కు తరలివెళ్లిన తిమ్మాపూర్ బిజెపి శ్రేణులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర పట్టణాభివృద్ధిద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం రోజున కరీంనగర్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం హౌసింగ్ బోర్డ్ లో ఏర్పాటుచేసిన పబ్లిక్ మీటింగ్ కు తిమ్మాపూర్ మండలం బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. తిమ్మాపూర్‌లోని జ్యోతిష్మతి కళాశాల నుండి భారీ వాహన ర్యాలీతో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ పబ్లిక్ మీటింగ్‌కు తిమ్మాపూర్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఇట్టి వాహన ర్యాలీని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్, తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాలమోహన్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి వాహన ర్యాలీలో తిమ్మాపూర్ మండల నాయకులు జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్,ఓ బి సి మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్, బిజెపి మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, బీజేవైఎంమండల ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్, అన్నాడి రమణారెడ్డి, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభన్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ పుల్ల శోభన్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి. శ్రావణ్ కుమార్, రాధ, వెంకన్న, యేసు, ఆనందం, అనిల్, కుమార్, దాస్, రమేష్, బిక్షపతి, నరేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సబ్ జైలు తనిఖీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని సబ్ జైల్‌ను శుక్రవారం వరంగల్ రేంజ్ డీఐజీ ఎం. సంపత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు రికార్డులను పరిశీలించి ముద్దాయిలతో కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు ఆవరణలో నడుస్తున్న పెట్రోల్ పంపును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ జైలు సూపరింటెంట్ ఎం. దేవేందర్, అసిస్టెంట్ జైలర్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రమణ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## కె.వి.నారాయణ రెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ఆవరణలో కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి, ప్రభుత్వ (ఆదర్శ) డిగ్రీ కళాశాల స్థాపకులు కె.వి.నారాయణ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ రామస్వామి మాట్లాడుతూ 1965 సంవత్సరంలో జమ్మికుంటలో కె.వి. నారాయణరెడ్డి ఆదర్శ కళాశాలను ఏర్పాటు చేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే గొప్ప లక్ష్యంతో నాడు కళాశాలను ఏర్పాటు చేసిన కె.వి నారాయణరెడ్డి సేవలను కొనియాడారు. అవంతరం రాబోయే విద్యా సంవత్సరానికి డిగ్రీ అక్మీషన్ల కొరకు రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు. అదే విధంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్యర్యంలో షీల్డ్ లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రమేష్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు డా. పుల్లూరి సంపత్ రావు, న్యాయవాది సదయ్య, ఎం.ఏ.హుస్సేన్, ఎం.డీ. అన్వర్ బాబు, పూర్వ విద్యార్థుల సంఘం కళాశాల కన్వీనర్ డా.కె.రాజేంద్రం, అధ్యాపకులు డా. ఎస్. ఓదేలు కుమార్, డా.గణేష్, డా. మాధవి, కిరణ్ కుమార్, రాజకుమార్, డా. రవి, పి. శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, రవి ప్రకాశ్, సాయికుమార్, అరుణ్ రాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రాజకీయ వికాసానికి "బండి" నాంది

**- కొత్త అనిల్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజకీయం అంటేనే పదవులు,ఎత్తుగడలు, జన సమీకరణలు, ఆర్భాటాలు మరీ ముఖ్యంగా ...ఎన్నికలు గెలుపు ఓటములు. గెలవడమే ప్రధాన లక్ష్యంతో అధికారం కోసం పదవుల కోసం రాజకీయాల్లోకి వచ్చేవారు ఎన్నో రకాల విమర్శలు వాక్యాలు చేస్తూ ప్రత్యర్థులను ఏదో రకంగా నిరుత్సాహపరచాలని చూస్తూ పరస్పరం చేసుకునే రాజకీయ వ్యాఖ్యల వల్ల ఫలితాల్లో ఏవైనా తారతమ్యాలు ఉండవచ్చు కానీ సంబంధిత ప్రాంత అభివృద్ధి,నిధుల కేటాయింపులు, మౌలిక వసతుల ఏర్పాట్లు వనరుల ప్రయోజనం చేసుకునే సందర్భంలో రాజకీయ నాయకులు కలిసికట్టుగా ఉంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావలసిన హక్కులను రాబట్టుకోవచ్చు. అలాంటి కొత్త రాజకీయ మైత్రీ వాతావరణన్ని కరీంనగర్ లోని మల్టీ పర్పస్ పాఠశాల ఉద్యానవన ప్రారంభోత్సవంలో బండి సంజయ్ కుమార్ నెలకొల్పారు. ఎందరో చరిత్రకారులను రాజకీయ నాయకులు దేశానికి అందించిన కరీంనగర్ జిల్లా రాజకీయాలు ప్రతిసారి వార్తల్లో కీలకంగానే ఇక్కడ ఏది జరిగిన అదొక ప్రతిసారి ఒక కొత్త పద్ధతికి కరీంనగర్ వేదికగా నిలబడుతుంది.



అలాంటి సందర్భమే మళ్లీ ఈరోజు కరీంనగర్లో మల్టీపర్పస్ పాఠశాల ఉద్యానవన ప్రారంభోత్సవంలో జరిగింది. "తనకు ఎవరితో ఎలాంటి విభేదాలు లేవని ఎవరెన్ని విమర్శలు చేసినా వాటిని పట్టించుకోనని.స్నేహ పూర్వక రాజకీయాలకు కరీంనగర్ కేంద్ర బిందువు కావాలని దేశంలోని రాజకీయాలకు కరీంనగర్ ఆదర్శవంతంగా ఉండాలని రాజకీయాలంటే కేవలం విభేదాలు విమర్శలు కాదని,సమిష్టి కార్యాచరణతో ముందుకుపోయి ప్రాంతాన్ని ప్రగతి పథంలో నడపడమే ప్రధాన లక్ష్యమని నాయకులంతా కలిసి రావాలని" కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఒక సహృద్భావ వాతావరణానికి కొత్త రాజకీయ రీతికి తెర తీశారు. రాజకీయాలంటేనే కక్షపూరిత వాతావరణం పోటీ తత్వం తీవ్రంగా ఉంటుంది అలాంటి రంగంలో ఏ చిన్న విమర్శ లేకుండా ఎవరు ఎన్ని అన్న తనదంటూ వెళ్లే దారిలో నడుస్తూ కేంద్రమంత్రి స్థాయి వరకు వెళ్లిన బండి సంజయ్ కుమార్ చేసిన ఈ ప్రకటన అన్ని పార్టీల కార్యకర్తల్లో అభిమానుల్లో ముఖ్యంగా కరీంనగర్ ప్రజల మనసుల్లో ఒక నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది.ప్రస్తుతం కరీంనగర్ దేశంలోనే అత్యున్నత నగరంగా వెలుగొందుతుందని అలాంటి నగరంలో మనమంతా ఒక స్నేహితుల ఉండాలని మా మధ్య ఏమి లేదు మీరు కూడా కలిసి ఉండండి అంటూ అన్ని పార్టీల కార్యకర్తలకు బండి సంజయ్ కుమార్ ఇచ్చిన సందేశం ప్రస్తుతం రాజకీయంలో ఒక స్ఫూర్తివంతమైన అంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా బండి సంజయ్ కుమార్ గారు ఇలాంటి ఉరవడిని కొనసాగించారు. గతంలో తనను విమర్శించిన నాయకుల కంటే ఈరోజు నాలుగు మెట్లు ఎక్కువ లోనే ఉన్న అని వారు మాట్లాడిన తీరు రాజకీయ కార్యకర్తలకు నాయకులకు ఒక మంచి సందేశాన్ని ఇచ్చింది.

## ఏ పార్టీ వాడని కాదు ఎంతటి వాడని చూడండి

- **పట్టభద్రులకు ఓటు అనేది వజ్రాయుధం**
- **ఆలోచించి ఓటు వేసి గెలిపించండి మార్పు చేసి చూపిస్తా**
- **పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఏ పార్టీ వాడని కాదు ఎంతటి వాడని చూడండి.. పట్టభద్రులకు ఓటు అనేది వజ్రాయుధం... ఆలోచించి ఓటు వేసి గెలిపించండి మార్పు చేసి చూపిస్తా అని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలలో యాజమాన్యం, పట్టభద్రులతో సమావేశమై వారి మద్దతు కోరినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపెడుతున్నారని ప్రజలకు అక్కరకురాని హామీలను ఇచ్చి మరింత సోమరిపోతుల్లో తయారు చేస్తున్నారని ఈరోజు గ్రామాలలో పెద్ద ఎత్తున యువత డిగ్రీలు పీజీలు చేసి ఖాళీగా ఉంటున్నారని వారికి సరైన రిసోర్స్మెంట్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏ ప్రభుత్వాలు ఏ శాసన మండలిలో గెలుపొందిన అభ్యర్థులు వారికి చేసింది ఏమీ లేదని తనను పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తనని అధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రతి మండలంకు రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి పట్టభద్రులకు యువతకు మంచి మార్గ నిర్దేశం చేసేలా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా ఇప్పుడున్న విద్యావ్యవస్థ కుంటుపడి ఉన్నదని లక్షలలో ఫియర్ నెంబర్ రాక డిగ్రీ కళాశాల మూతపడడంతో యువత చేసేదేమీ లేక నిడదరులు పడుతున్నారని ఇది ఏనాటికైనా మన రాష్ట్రానికి దేశానికి సరైనది కాదని అన్నారు.యువతను సరైన మార్గంలో నడిపించడానికి ప్రతి మండల జిల్లా కేంద్రాల్లో లైబ్రరీలను బలోపేతం చేస్తానని రిసోర్స్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి వివిధ రంగాల్లో శిక్షణ నేర్పించి ఉద్యోగ కల్పన ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

## అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు రేషన్ కార్డులు అందించాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు**

**సూర్య గన్నేరువరం**



అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు రేషన్ కార్డులు అందించాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ, రాష్ట్ర నాయకులు పుల్లెల పవన్ కుమార్ కోరారు.వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్లో తెల్ల రేషన్ కార్డులు ఏ షంతులు లేకుండా అందించాలి. ప్రజా పాలన పేరుతో ఇంటింటా సర్వే చేసి అప్లికేషన్లు పెట్టుకున్నటువంటి ప్రజలందరికీ వారి ఇంటికి వెళ్లి పరిశీలన చేసి లేనివారికి వెంటనే అందించాలి గ్రామసభల ద్వారా మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలలో నివసిస్తున్నటువంటి ప్రజలందరికీ నీడలేని వారికి పెంకుటిల్లు ఉన్నవారికి గుడిసెలు ఉన్నవారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్లు అందించాలా లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాడుతాం తెల్ల రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి కార్డులు లేక చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. ఇంతకుముందున్నటువంటి కెసిఆర్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలకు డబుల్ బెడ్ రూములు ఇస్తానని తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని గత పది సంవత్సరాలు పరిపాలించి చివరికి అప్పులపాలు చేసినటువంటి చరిత్ర కేసీఆర్ కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం వెంటనే ఏ షరతులు లేకుండా నేరుగా ప్రజా పాలన అనే పేరుతో ముందుకు వెళుతున్నటువంటి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం కానీ ఈ గ్రామ సభలు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అసలు ఎవరికీ వస్తాయో రావో అనే పరిస్థితుల్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు కాబట్టి వెంటనే గ్రామాలలో నివసిస్తున్నటువంటి వారందరికీ తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారో వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయాలని ఈ ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నాం లేనిపక్షంలో ప్రజల పక్షాన ఉండి వారికి ఉండడానికి ఇల్లు తినడానికి తెల్ల కార్డు ద్వారా ఆరోగ్యశ్రీ బియ్యం ఇంకా వచ్చేటువంటి సంక్షేమ పథకాలు వచ్చేంతవరకు వారిపక్షాన ఉండి పోరాటం చేస్తామని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలో టీడీపీ మండల కన్వీనర్ గుండా, పరుశరామ్ గౌడ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుంది. శుక్రవారం రోజున ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి,ఆడ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులైన దామెర సత్యం, అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. దామెర సత్యం మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం 2024-26కు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 26-10-24 రోజున వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించడంతోపాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ తెలంగాణ అంతట కనిపిస్తున్నాయి ,అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదర్శిస్తున్నారు అనేకమంది పార్టీ సభ్యత్వం పట్ల ఆకర్షితులవుతున్నారు ప్రజల నుండి సభ్యత్వం పట్ల మంచి స్పందన వస్తుందని తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సైనికుల్ల పనిచేయాల్సిన బాధ్యత ఉంది.ఈ కార్యక్రమంలో దసరాపు సాగర్, గన్నేరువరం మండల టీడీపీ నాయకులు, పెద్ద రాజయ్య గౌడ్,మల్లయ్య, వెంకటేష్, పోచయ్య, రాజు, సంపత్తో పాటు టీడీపీ నాయకులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పుల్లూరి స్వప్న కులావివాదంపై పిటిషన్ను కొట్టివేసిన హైకోర్టు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రకటించిన పుల్లూరి స్వప్న సదానందం కులం పై హైకోర్టు లో వేసిన కేసు కొట్టివేశారు. పుల్లూరి స్వప్న తల్లిదండ్రులు ఎస్సీలు కాదని బీసీలు అని ఆమె ఎస్సీ కాదు బీసీ అని కొందరు హైకోర్టును ఆశ్రయించారు కాగా కోర్టు ఈ కేసులో కుల వివాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది అధికారులు విచారణ జరిపి సమగ్ర సమాచారంతో నివేదిక అందించారు నివేదిక ఆధారంగా హైకోర్టు పుల్లూరి స్వప్న తల్లిదండ్రులు ఇద్దరు మాదిగలే అని ప్రకటించింది పిటిషన్ను కొట్టివేసింది.మార్కెట్ కమిటీ చైర్మన్ గా పుల్లూరి స్వప్న పదవి బాధ్యతలు చేపట్టడానికి అర్హురాలని తీర్పునిచ్చింది.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలంలోని బంజేరుపల్లి తండా (బి)గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బానోతు సంతోష్ నాయక్. నున్సవత్ రాజశేఖర్ నాయక్ కుటుంబాలకు బంజేరుపల్లి తండా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగుల అద్వర్యంలో బానోతు సంతోష్ నాయక్ కుటుంబానికి రూ. 20,000 నున్సవత్ రాజశేఖర్ కుటుంబానికి రూ.10,000 సుకన్య సమృద్ధి బాండ్లను గ్రామ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఉపాధ్యక్షులు రాజునాయక్, రతన్ నాయక్, కోశాధికారి శ్రీను నాయక్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు వారు తెలిపారు.

## ఎలగందుల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కేంద్ర మంత్రికి వినతి

**సూర్య కరీంనగర్ టౌన్**



చరితాత్మకమైన ఎలగందుల గ్రామాన్ని మండలంగా చేయడానికి తన వంతుగా కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్కు భారతీయ జనతా పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు.దానికి మంత్రి సానుకూలంగా స్పందించి కృషి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.

## ముగిసిన గ్రామసభలు

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన గ్రామసభలు శుక్రవారంతో ముగిసాయి. వీణవంక మండల కేంద్రంలో కొన్ని గ్రామాలలో గ్రామ సభలు సజావుగా జరిగిన మరికొన్నిచోట్ల రసభాసగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామసభలు ముగియడంతో దరఖాస్తుల ప్రక్రియ అయిపోయిందని ప్రజలు అనుకోవద్దని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి, శీలం సురేందర్ రెడ్డి, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, పోతరవేన సతీష్, జగన్ రెడ్డి, అనిల్ రెడ్డి, కండే మహేందర్, గురవయ్య, రవి యాదవ్, విద్యా సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారిని సన్మానించిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

**సూర్య, రాయికల్**



జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కేలావత్ రాము నాయక్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామివారి శాలువాతో ఘనంగా సన్మానించి,మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు గత రెండు సంవత్సరాల నుండి రావాల్సిన పదవ తరగతి స్పాట్ ఎమౌంట్,బిసి కుల గణన ఎమౌంట్ ఇప్పించాలని,ఎన్నికల ఈయల్స్ గూర్చి డి.ఈ.వో దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా స్పాట్ ఎమౌంట్ కై రాష్ట్ర విద్యాశాఖకు వ్రాసి పంపామని,ఈయల్స్ ను ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికేట్స్ ఆధారంగా సంబంధిత డి.డి.వో లు జీవో 40 ప్రకారం మంజూరి చేయవచ్చని డిఈవో తెలిపినట్లు సంఘ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ,జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు అన్నారంభట్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు శుభాభినందనలు

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి అధ్యక్షణ మున్సిపల్ సాధారణ సమావేశనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధిపై దృష్టి పెడితేనే నాయకులకు దీర్ఘకాలిక గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ఎన్నికల్లప్పుడే రాజకీయం చేస్తే బాగుటుందని, నాయకులకు స్ఫూర్తిగా ఉండాలే తప్పితే అధికారమే పరమావధిగా భావించవద్దన్నారు.ప్రజా జీవితంలో ఉన్న వారు తప్పనిసరిగా నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటేనే గుర్తింపు అని తెలిపారు.నాయకులకు మంచి, చెడులతో పాటు మంచి నడవడిక చాలా ముఖ్యమని, 1995 నుండి ఇప్పటివరకు ఏ స్థానంలో కూర్చున్న ప్రజా సమస్యలపై



ప్రశ్నించడం మానలేదన్నారు.ఏ స్థానంలో ఉన్న ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేవాడినని, ఆ కాలంలోనే జడ్పీటీసీ గా రూ.60కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జీవితంలో గుర్తుండిపోయే ఘట్టం అన్నారు.నా రాజకీయ జీవితంలోనూ ఎన్నో మధుర స్మృతులు ఉన్నాయని, నాకున్న 4ఏండ్ల కాలంలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ఇప్పటికే 5ఏండ్ల కాలంలో రూ.110కోట్లతో పట్టణాన్ని అభివృద్ధి చేయడం శుభ పరిణామం అన్నారు. రాబోయే రోజుల్లోనూ వేములవాడ పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. విజయవంతంగా 5ఏండ్ల పాలన పూర్తి చేసుకున్న పాలకవర్గ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు.5 సంవత్సరాలగా మీకు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించి ప్రజలకు మీరు చేసిన సేవలు మరొకరికి స్ఫూర్తి గా నిలవాలని సూచించారు.ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లను ఈ నెల 26 నుండి అమలు అవుతుందని, ప్రజా ప్రతినిధులు పదవి లేకున్నా మీకు ఉన్నా అనుభవాలను ఉపయోగించి ప్రజలకు అండగా ఉండాలని కోరారు.

# మానకొండూర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## - డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి క్షేత్రస్థాయి పర్యటన

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అంటూ నియోజకవర్గ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆయన శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి మానకొండూర్ పంచాయతీ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థ, మినీ టాంక్ బండ్ పై చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను సందర్శించి, విద్యార్థుల అవసరాలను సమీక్షించారు.పాఠశాల వద్ద విద్యార్థుల సౌకర్యం కోసం రెండు మినీ హైమాస్ లైట్లు,8 హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు రాత్రిపూట సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వివరించారు.సుందరీకరణలో భాగంగా మినీ టాంక్ బండ్ కు కొత్త ఆకర్షణలను జోడిస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బతుకమ్మలు, వినాయక నిమజ్జనాల కోసం ఈ చెరువును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించేందుకు రూ. 2 లక్షలు



కేటాయించామని, అలాగే మానకొండూర్ లో డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ. 22 లక్షలు మంజూరు చేశామని వివరించారు.అనంతరం ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడు తూ మానకొండూర్ లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నిధులు కేటాయించ డమే కాకుండా, చెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థుల సౌకర్యం కోసం హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు నరేందర్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై డ్రైనేజీల లేమి కారణంగా వర్షపు నీరు రహదారిపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. డ్రైనేజీ నిర్మాణం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించవచ్చు అన్నారు.సుడా నిధుల ద్వారా విడతల వారీగా పనులను పూర్తి చేసి, డ్రైనేజీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.మినీ టాంక్ బండ్ సుందరీకరణ పనులు అసంప ూర్తిగా ఉండడమే కాకుండా నాసిరకంగా పూర్తి చేయడం వల్ల ప్రజాధనం వృథాగా పోయిందని ఎమ్మెల్యే ఆరోపించారు. అసంపూర్తి పనులకు పూర్తి బిల్లులు తీసుకున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన వెల్లడించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మానకొండూర్ అభివృద్ధి పట్ల చూపిస్తున్న కృషిని ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మత్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎర్రోళ్ల కవిత ,చలిగంటి సంపత్, ఇర్ఫాన్, కనుకం అశోక్, కోండ్ర సురేశ్, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, జీడి శ్యాం కుమార్, వరహాల చారి,నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేషం గౌడ్ తోట శ్రీనివాస్, రాపాక సుభాష్, మడుపు ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంచి ఆహారపు అలవాట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు ఆహారపు అలవాట్లపై తగిన అవగాహన కలిగి ఉండాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ అన్నారు. శుక్రవారం మానకొం డూరు మండలంలోని దేవంపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు గాజుల రమేష్ కళాబృందం చేత ఆహారపు అలవాట్లచేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం కోసం చిట్కాలు అనే అంశంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఇందులో సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు, అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, ఇతర ఆహారపు అలవాట్ల గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జగన్నాథం, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు తోపాటు ఐజీడి సంస్థ మండల కోఆర్డినేటర్ నవీన్ కళాబృంద సభ్యులు వేణు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను29 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మునేందర్ ఎంపీడీవో స్వాతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పేకాటరాయుల్లను పట్టుకున్న గంగాధర పోలీసులు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం మధురనగర్ శివారులోని ఓ మామిడితోటలో పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్నట్లు గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. సమాచారం మేరకు శు క్రవారం సాయంత్రం పేకాట ఆడుతున్నట్లు పక్క సమాచారం తో సంఘటన స్థలానికి వెళ్లి పేకాట ఆడుతున్న పిల్లి శ్రీనివాస్, గడ్డి బాలయ్య,కడువా హరీష్, గుండా రమేష్, నిచిత, కొప్పుల ఆనందం, పిల్లి శ్రీనివాస్ కరీంనగర్ లను అదుపులోనికి తీసుకొని 20వేల 5వందల నగదు 7సెల్ ఫోన్స్,4మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు..

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**సూర్య మెట్‌పల్లి:-**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు అర్హులైన అందరికీ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ మొరపు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడ పోటీలు

**సూర్య -కోరుట్ల రూరల్**



యూసఫ్ నగర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యార్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహి స్తున్న ఆటలను తిలకించిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం మరియు శారీరక దృఢత్వం కొరకు ఆటలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ ఆటలు ఆడలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం రోజున గ్రామంలోని రెండు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ తన సొంత ఖర్చులతో బహుమతు లను అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గంగుల నరేష్, ఉపాధ్యాయులు భాస్కర్ శైలజ, చాంద్ ఖాన్, జనార్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్పూర ఠాగూర్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



జిల్లా,నగర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో నగర కార్యాలయంలో నాయీబ్రాహ్మణ ముద్దుబిడ్డ,బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం ,భారతరత్న అవార్డు గ్రహీత , బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూర ఠాగూర్ 101 జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోని స్వీట్స్ పండ్లు పంపకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం మొండయ్య నాయీ,జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్ నాయీ,నగర గౌరవ అధ్యక్షులు ఔదుర్తి లక్ష్మణ్ కుమార్ నాయీ,నగర ప్రధాన కార్యదర్శి కంది వెంకటేష్ నాయీ,జిల్లా యువజన సంఘం కన్వీనర్ సమ్మెట శ్రీనివాస్ నాయీ,కో కన్వీనర్ ఓరుగంటి వేణు నాయీ,నగర ఉపాధ్యక్షులు జంపాల బిక్షపతి నాయీ, జనగాం రాజయ్య నాయీ,అందుర్తిహరిప్రసాద్ నాయీ,నగర కోశాధికారి నిలిగొండ సదానందం నాయీ పాల్గొన్నారు

## భూ పత్రాలు లాక్కెళ్లి బెదిరింపులకు పాల్పడ్డ ఇద్దరి రిమాండ్

**సూర్య వేములవాడ**

భూమి పత్రాలు లాక్కెళ్ళి భూమి రిజిస్ట్రేషన్ చేయకుంటే చంపుతానని బెదిరించిన ఎదురుగట్లకు చెందిన రౌడీషీటర్ కాదారి తిరుపతి, కోరేంకు చెందిన విలేఖరి రొమాల రవిలను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ వెల్లడించారు.

## విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సామాజిక అవగాహన పెంపొందించాలి

**సూర్య కొత్తపల్లి**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి సామాజిక అవగాహన పెంపొందించాలని ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. బాలికల దినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాలలో హాజరయ్యారు. పాఠశాల స్థాయిలో ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు అన్ని అంశాలమైన అవగాహన కల్పించాలని అప్పుడే భవిష్యత్ తరాలకు ఎంతో గాను వారు దోహదపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో తెలంగాణ

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల బానిస సంకెళ్లు తొలగిపోయి ఏడాది గడిచిందన్నారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ సర్కార్ అరాచక పాలన చేసిందని, అన్ని రంగాల్లో దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను కొంత ఆలస్యమైనా అన్నింటిని నెరవేరుస్తుందని కేకే మహేందర్ రెడ్డి వెల్లడించారు. గత బి ఆర్ ఎస్ హయాంలో 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అతివృష్టి,అనావృష్టి వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో కమిషన్లు దండుకొని



తెలంగాణను దోచుకున్నారని, దేశాన్ని కూడా దోచుకునేందుకు టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలు కేటీఆర్,కేసీఆర్ దుష్ట బుద్ధిని గ్రహించి ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి వెల్లడించారు. సిరిసిల్లలో అసైన్డ్ భూములన్నీ బిఆర్ఎస్ నాయకులకు కట్టబెట్టారని ఇప్పుడు ఒక్కొక్కటిగా కేటీఆర్ హయాంలో జరిగిన కుంభకోణాలు బయట పడుతున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని,అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో ఎలక్షన్లు వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందే దుస్థితి ఉండేదని, ప్రస్తుతం ఎలక్షన్లు లేకున్నా హామీ ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే బాధ్యత ప్రజా ప్రతినిధిగా కేటీఆర్ కు లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కేటీఆర్ చిల్లర రాజకీయాలు మానుకొని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి కల్లూరు చందన, ఎల్లే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సారు నా కొడుక్కు పించాన్ ఇప్పించండి బాంచెన్...

## - ఎమ్మెల్యే వద్ద వికలాంగుడి తల్లి మొర

**సూర్య మెట్‌పల్లి:-**



సారు నా కొడుక్కు పించాన్ వస్తలేదు ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టించు కోవడం లేదు మీరైనా జర పింఛన్ ఇప్పించండి బాంచన్ అంటూ ఓ తల్లి ఎమ్మెల్యే వద్ద మొర పెట్టుకుంది. వివరాల్లోకి వెళ్ళితే పట్టణంలోని 21 వార్డులో నిర్వహించిన ప్రజా పాలన సభలో అదే వార్డుకు చెందిన ఓ తల్లి తన వికలాంగుడైన కుమారుడు పవర్ అజయ్ ను తీసుకొని వచ్చి తన కొడుకు వికలాంగుడని ఎన్నిసార్లు సదరం క్యాంపుకు వెళ్లిన అక్కడ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని తన కొడుక్కు పెన్షన్ వచ్చేలా కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ను వేడుకుంది దీంతో స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ వెంటనే ఆ వికలాంగుడికి సదరం సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోగలరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో 01.01.2025 వ తేదీ వరకు పట్టాదారు పాసుబుక్కు పొందిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. మండలం లో కొత్తగా 538 కొత్త పాసుబుక్కులు వచ్చాయని ,దానికి సంబంధించిన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ తో పాటు దరఖాస్తు ఫారాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో రైతు భరోసా వస్తున్న రైతులు మరలా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణం లో ప్రజాభిప్రాయ సేకరణ జరిగేలా చూడాలి

## - ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ భద్రత ఏర్పాట్ల పై సమీక్షా

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ రెండో దశ 2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ల నిర్మాణం కోసం ఈనెల 28న జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో మంగళవారం ఎన్టీపీసీ జ్యోతినగర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కు సంబందించి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు, డీసీపీ చేతన, ఎన్టీపీసీ, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఇట్టి సమావేశం లో పటిష్టమైన భద్రత బందోబస్త్ ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభావిత గ్రామాలకు చెందిన ఆయా గ్రామాల ప్రజలు ఎంతమంది హాజరవుతారు, సమావేశం లో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్, పాస్ ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాటు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫిషల్స్ వచ్చే దారిలో బందోబస్త్, పబ్లిక్ వచ్చే దారిలో క్యూఆర్టీ ల ఏర్పాటు కు సంబంధించిన అంశాలు చర్చించారు. సమావేశం లో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యల పై చర్చించిన అనంతరం సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంకా ఈ సమావేశం లో రామగుండం కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, రామగుండం ఎన్టీపీసీ సీజిఎం చందన్ కుమార్ సమంత, అధికారులు బిజోయ్ కుమార్ సిక్దర్, ప్రవీణ్, కె.వి.రావు, పెద్దపెల్లి ఆర్డీవో బి.గంగయ్య తదితరులతో పాటు పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# ఉచితంగా పెరటి కోళ్ల పంపిణీ

**సూర్య - మానకొండూర్ :**



పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాల కోరుట్ల వారి ఆధ్వర్యంలో భారత వ్యవసాయ పరిశోధనా మండలి వారి సౌజన్యంతో మానకొండూరు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో షెడ్యూ ల్డ్ కులాల ఉపప్రణాళిక కింద పెరటి కోళ్లను,వాటికి సంబంధించిన దాణా,నీటి తొట్లను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వివిధ రకాల దేశవాళీ కోళ్ల జాతులను నాలుగు నుంచి ఐదు వారాల వయసుగల గ్రామ ప్రియ కోళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. సుమారుగా 2000 కోళ్లను పంపిణీ చేసినట్లు కార్యక్రమం ఇంఛార్జ్, కన్వీనర్ అసోసియేట్ ప్రొఫెసర్ పశువైద్య కళాశాల కోళ్ల శాస్త్ర విభాగం డా. డి. రాంబాబు తెలియజేశారు. సుమారుగా 220 మంది లబ్ధిదారులకు ఉచితంగా కోడి పిల్లలతో పాటు దాణా నీటితోట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోరుట్ల కళాశాల అసోసియేట్ డీన్ డా. దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెరటికోళ్లను వ్యవసాయ అనుబంధ రంగంగా మలుచుకున్నట్లయితే ఎటువంటి పెట్టుబడి లేకుండా రైతులు పోషకాలతో కూడినటువంటి గుడ్లు, మాంసమును పొందడమే కాకుండా అదనపు ఆదాయాన్ని అర్జించవచ్చునని రైతులకు సూచించారు. ప్రోగ్రాం కన్వీనర్ డా.రాంబాబు మాట్లాడుతూ సకాలంలో టీకాలు, పోషకాలతో కూడిన దాణ అందించడం ద్వారా కోళ్లు రోగాల బారిన పడకుండా అధిక మొత్తంలో గుడ్లు, మాంసమును పొందవచ్చని, రైతులు ఉచిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా. వినోద్ కుమార్,మండల పశు వైద్యాధికారి డా. సుష్మిత ,డా అరవింద్ రెడ్డి ,పశు వైద్య కళాశాల బోధన సిబ్బంది డా. విశాల్ కుమార్ ,మండల్ స్టాఫ్ బలరాం ,విజయలక్ష్మి ,సంధ్య ,కనకయ్య ,పోచయ్య ,అనిత ,వెంకటయ్య ,రాజయ్య, తదితరులు ఉన్నారు..

# సెర్మోనియల్ పరేడ్ ప్రాక్టీస్ ను పరిశీలించిన ఏఎస్ఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–2 ఏరియాలో ఈ నెల 26వ తేదీన నిర్వహించే 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డా.ఏపిజే నిర్వహించే ప్రధాన వేడుకలలో సెక్యూరిటీ విభాగం నిర్వహించే సెర్మోనియల్ పరేడ్ ప్రాక్టీస్ ను ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే రోజున సెక్యూరిటీ సిబ్బంది ముఖ్య అతిథి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య కి అందించే గౌరవ వందనం, కవాతును పరిశీలించి, సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్ట్రక్టర్ పి.రాజయ్య, జమేదార్లు సంపత్, విజయ్ కుమార్, ఎస్%ఆ%పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి

## - 5వ రోజు దీక్షకు పలువురు మద్దతు

**సూర్య- పెద్దపల్లి రూరల్**



ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్స్ ను కన్వర్షన్ చేయాలని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యం రావు, భిక్షపతి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్, మాతంగి రాజయ్య, రామస్వామి, సదానందం, శంకర్ డిమాండు చేశారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్టీజన్లు 5వ రోజు శుక్రవారం చేసిన దీక్షా శిబిరాన్ని నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు ఉత్పత్తి, సరపరా, పంపిణీ తదితర కీలకమైన విభాగాల్లో విద్యుత్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్స్ అనే పేరు పెట్టి వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆగ్రహించారు. విద్యుత్ సంస్థలో ఒకే విధమైన పనిచేస్తున్న వారికి రెండు సర్వీస్ రూల్స్ ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఆర్టిజన్స్ అందరినీ విద్యుత్ ఉద్యోగుల రూల్స్ లో చేర్చి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టీజన్ కార్మికులు టివిఎసి జెఎసి జిల్లా చైర్మన్ కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్టరాజు, కో–చైర్మన్ దుర్గం విశ్వనాథ్, ఫైనాన్స్ సెక్రటరీ దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, కాంపెల్లి రఘు, జడల సత్యం, దాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు అందించిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



తల్లిదండ్రులు అందించిన ఉద్యో గాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆర్జీ–2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ–2 జిఎం కార్యాల యం నందు కారుణ్య నియామకాల్లో భాగంగా చనిపోయిన /మెడికల్ ఇన్వాలిడేషన్ అయినటువంటి ఏడుగురు మాజీ ఉద్యోగుల వారసులకు శుక్రవారం జిఎం బండి వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిలో ఒక మహిళ ఉన్నారు. వారికి ఆర్జీ–2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డీజీఎం (పర్సనల్) %ఆ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్, తదితరులు పాల్గొన్నారు.